


మంత్రి కేటీఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో బీజేపీ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రటరీ అన్వర్, సెక్రటరీ దేవేందర్, అర్బత్, నియామత్, ఫరీద్, ఫతేనగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఇబ్రహీం లతో పాటు వందమంది కాంగ్రెస్, బీజేపీ నేతలు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 14

## సీఎం కేసీఆర్‌పై నమ్మకంతో బీఆర్ఎస్‌లో చేరికలు



అభివృద్ధి కేవలం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని నమ్మిన ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అన్నారు. డివిజన్ పరిధిలోని 30 మంది బీజేపీ నాయకులకు మంగళవారం గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అయిలయ్యాయాదవ్, తుకారాం, రాజు, చున్నూపాషా, రాము, వెంకటేశ్‌గౌడ్, సత్తయ్య పాల్గొన్నారు.

– మూసాపేట, నవంబర్14

# అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 14 : అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని.. పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు కండ్లముందే కనబడడంతో ఆయా వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో మూసాపేట డివిజన్ కబీర్‌నగర్‌కు చెందిన 50 మంది యువకులు ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసేది బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. పార్టీలో చేరిన యువకులు బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీని అందించేందుకు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులున్నారు.



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న యువకులు

**ఎమ్మెల్యేకు మార్వాడీల మద్దతు..**

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 14 : సమాజంలోని సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేశానని.. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కృష్ణారావుకు మూసాపేట మార్వాడీ సంఘం నేతలు సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బతుకుదెరువు కోసం వివిధ ప్రాంతాల నుంచి కూకట్‌పల్లికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకున్నానన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమప్రాధాన్యత లభించిందని.. ఏ వర్గాన్ని ఇబ్బంది పెట్టలేదన్నారు. నగరంలో ప్రజలందరూ కలిసిమెలిసి జీవించడం వల్లే నగరం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్, మార్వాడీ సంఘం నేతలున్నారు.




ఎమ్మెల్యే కృష్ణారావుకు మద్దతు పలికిన మూసాపేట మార్వాడీ సంఘం నేతలు



బాలానగర్: ఆనంద్‌కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహయాదవ్



బాలానగర్: బాలానగర్ రాజుకాలనీ రోడ్‌లో పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



బాలానగర్: జవహర్‌కాలనీలో కరపత్రాలు అందజేస్తూ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

# కారు గుర్తుకు ఓటేద్దాం.. కృష్ణారావును గెలిపించుకుందాం

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 14 : అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మాధవరం కృష్ణారావును ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించుకుందామని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ వసంతనగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులను చూడాలని మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. వసంతనగర్‌లో పార్కులు, అంతర్గత రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించిన ఘనత ఎమ్మెల్యే కృష్ణారావుదేన్నారు. కారు గుర్తుకు ఓటేసి... భారీ మెజార్టీని అందించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనగాం సురేశ్‌రెడ్డి, సాయిబాబా చౌదరి, సాయిశ్రీనివాస్, రాజేశ్‌రాయ్, కట్టా నరసింగరావు, నారాయణరాజు, అసోసియేషన్ నేతలు ఎర్రా నాగేశ్వర్‌రావు, మహిళా నేతలు, కాలనీవాసులున్నారు.

**దివ్యాంగులంతా బీఆర్ఎస్ వెంటే..**

దివ్యాంగులకు అండగా నిలిచి ఆదుకున్నది సీఎం కేసీఆర్‌యేనని.. ఈ ఎన్నికలలో దివ్యాంగులంతా బీఆర్ఎస్ పార్టీ వెంటే నడుస్తున్నారని కార్పొరేటర్ శిరీషాబాబూరావు అన్నారు. మంగళవారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాలు, అంబేద్కర్ నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కృష్ణారావు గెలిచిన తర్వాతే కాలనీలు, బస్తీలలో ప్రజా సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాలలో ఎమ్మెల్యే సొంత నిధులతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా దివ్యాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దివ్యాంగులు ఆసర పించన్లు పెంచి.. కష్టకాలంలో అండగా నిలుస్తున్నాడని.. ఈ ఎన్నికలలో దివ్యాంగులంతా బీఆర్ఎస్ పార్టీకి... ఎమ్మెల్యే కృష్ణారావుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, అనితాశ్రీపాల్, అరుణాశెట్టి, దండు యాదగిరి, ఆనంద్, కళ్యాణ్, యాదుల్, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.



వసంతనగర్ కాలనీలో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

**మరోసారి ఆశీర్వదించండి..**

కూకట్‌పల్లి ఊరి బిడ్డ మాధవరం కృష్ణారావును మరోసారి ఆశీర్వదించాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి గ్రామంలోని పలు కాలనీలలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కూకట్‌పల్లి గ్రామంలో ప్రజా సమస్యలన్నింటిని పరిష్కరించారని, రామాలయాన్ని, చిత్తారమ్మ దేవాలయాలను అభివృద్ధి చేశారని తెలిపారు. కార్యక్రమంలో వాసు దేవరావు, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

**జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం**

అల్లాపూర్: అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపుకోసం మంగళవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మావతినగర్ లో పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేటర్ సబీహాబేగం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత తొమ్మిదేండ్లలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూలో చేసిన అభివృద్ధి వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ఓట్లు అభ్యర్థించారు.



జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాలలో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ శిరీషాబాబూరావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు



కూకట్‌పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నేతలు



పద్మావతినగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం



కూకట్‌పల్లిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాలలో నివసిస్తున్న దివ్యాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి.. బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటించారు.